# పిల్లల బొమ్మల

# పి.వి. నరసింహారావు



సహజకవి
అయినాల మల్లేశ్వరరావు

పిల్లల బొమ్మల

# పి.వి. నరసింహారావు

భారత తొలి తెలుగు ప్రధాని




రచన

సహజకవి

సంపాదకుడు

డాక్టర్ వెలగా వెంకటప్పయ్య పి.హెచ్.డి.



ప్రచురణ

రవీంద్ర పబ్లిషింగ్ హౌస్

28-22-17/4 - జాని వీధి, అరండల్‌పేట, విజయవాడ.

**పిల్లల బొమ్మల పి.వి. నరసింహారావు**

రచన :

సహజకవి **అయినాల మల్లేశ్వరరావు**

**డాక్టర్ వెలగా వెంకటప్పయ్య**

**© స్వాతి బుక్ హౌస్**

**లిల్లీ, తెనాలి**

**రూ. 60-00**

**నాగేంద్ర ఎంటర్ ప్రైజస్,**

**విజయవాడ**

# విషయసూచి


| | | |
|---|---|---|
| 1 | మన పి.వి. | 3 |
| 2 | బాల్యం - విద్యాభ్యాసం | 4 |
| 3 | రాజకీయరంగ ప్రవేశం | 7 |
| 4 | రాజకీయ పదవులలో పి.వి. | 8 |
| 5 | ఆర్థిక సంస్కరణలు | 13 |
| 6 | పి.వి. అంటే పవర్‌ఫుల్ విజన్ | 15 |
| 7 | సాహిత్యాభిమానిగా పి.వి. | 18 |
| 8 | వెలుగుతోబాటు చీకట్లు | 25 |
| 9 | చివరి దినాలు | 28 |
| 10 | పి.వి.కి ప్రముఖుల నివాళులు | 30 |
| 11 | పి.వి. రాజకీయ రంగం కాల సూచి | 32 |
| 12 | పి.వి. జీవిత విశేషాంశాలు | 34 |
| 13 | పదవులకు పాకులాడని పి.వి. | 36 |
| 14 | స్థిత ప్రజ్ఞుడు పి.వి. | 38 |
| 15 | అనుభవశాలి | 38 |
| 16 | పాత తరానికి కొత్త తరానికి వంతెన పి.వి. | 40 |




**పి.వి. సంతకం**

# 1 మన పి.వి.



పి.వి.గారి పేరు అందరం వింటూన్నదే. ఎందరిలాగానో వారూ పల్లెటూరులో జన్మించారు. వీధిబడిలోనే చదువుకొన్నారు. పిదప బస్తీ వెళ్ళారు. కళాశాలలో చదువు సాగించారు. బాగా పుస్తకాలు చదివారు. పలు భాషలు నేర్చుకున్నారు. ప్రముఖుల నుంచి పలు విషయాలు తెలుసుకున్నారు. లోకం తీరు గమనించారు. రాజకీయ పరిస్థితులు అవగాహన చేసుకున్నారు.

రాష్ట్ర రాజకీయాలలో ప్రవేశించారు. ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలకు చేరువయ్యారు. ప్రజల మనిషి అనిపించుకున్నారు. రాష్ట్ర శాసన సభకు పోటీ చేశారు. శాసన సభ్యునిగా ఎన్నికైనారు. పిదప మంత్రి అయినారు. పలు శాఖలు జయప్రదంగా నిర్వహించారు. అందరిచే శహభాష్ అనిపించుకున్నారు. కోరకుండానే ముఖ్యమంత్రి పదవి వరించింది. అచట తన సత్తా చూపారు.

వారి దృష్టి క్రమంగా దేశ రాజకీయాలవైపు మరలింది. పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైనారు. పలు మంత్రిత్వశాఖలు, ముఖ్యంగా విదేశ మంత్రిత్వశాఖ నిర్వహించారు. తనదైన శైలిలో పాలనకు తోడ్పడ్డారు. వారి నిరంతర కృషి వారిపై దేశ ప్రధాన ప్రధాని కిరీటం ఉంచింది. అంత పెద్ద పదవిలో ఉన్నా "దేశానికి రాజునైనా రాష్ట్రానికి అమ్మవొడి కన్నబిడ్డనే" అన్న సౌమ్యశీలి పి.వి.

దేశ ప్రధానిగా పి.వి. పలు సంస్కరణలు చేశారు. దేశ ప్రతిష్ఠపెంచారు. ప్రగతి సాధించారు. పి.వి. మంచి ఉపన్యాసకులు, కవి, రచయిత, 'లోపలి మనిషి' – పేరుతో తన అనుభవాలను, జ్ఞాపకాలను రాశారు.

# 2 బాల్యం - విద్యాభ్యాసం



**పి.వి. తల్లిదండ్రులు పాములపర్తి సీతారామారావు, రుక్మాబాయమ్మ గారలు**

వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం, లక్నెపల్లి గ్రామంలో కాశ్యపగోత్రీకులైన పాములపర్తి సీతారామారావు, రుక్మాబాయి దంపతులకు 1921 జూన్ 28న పి.వి. జన్మించారు. ఆయన పూర్తి పేరు పాములపర్తి వెంకట నరసింహారావు. మనోహర రావు, మాధవరావు అనే సోదరులు, సరోజనీదేవి అనే సోదరి పి.వి.కి తోడబుట్టినవారు. పి.వి.ని తన చిన్ననాటికే రంగారావుగారు దత్తత తీసుకున్నారు. అమ్మమ్మగారింట జన్మించిన పి.వి. కరీంనగర్ జిల్లా, భీమదేవరపల్లి మండలం, వంగర గ్రామంలో పెరిగారు. వంగరలోనే ప్రాథమిక అక్షరాభ్యాసం చేశారు. హనుమకొండలో పాఠశాల విద్య, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల విద్య, పూనా, ఫెర్గూసన్ కళాశాలలో బి.ఎస్సీ., నాగపూర్ విశ్వవిద్యాలయంలో ఎల్.ఎల్.బి., ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సాహిత్యరత్న అభ్యసించారు. ఇంగ్లీషు, ఫ్రెంచి, స్పానిష్, అరబిక్, పార్సీ, హిందీ, సంస్కృతం, ఉర్దూ, తెలుగు, కన్నడ, మరాఠీ వంటి పదహారు భాషలను నేర్చుకున్నా, పదహారణాల అచ్చమైన స్వచ్ఛమైన ఆంధ్రుడు పి.వి.



వంగర గ్రామంలో పి.వి. గారి ఇల్లు

పి.వి. మెట్రిక్‌ల్యేషన్ పరీక్షలో ప్రప్రథములుగా నెగ్గారు. స్కూల్లో నేం, కాలేజీలోనేం చదువుల్లో ప్రథముడు. ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయుడు. విద్యార్థులకు గణనీయుడు. బంధు బాంధవులకు ఆదర్శప్రాయుడు. మిత్రకోటికి ఆత్మీయుడు. అలా సాఫీగా జరిగిపోయాయి పి.వి.కి బడి చదువురోజులు. ఆయనది అమోఘ మైన జ్ఞాపకశక్తి. చదువులో శ్రద్ధ, పరిశ్రమ ఆయన ప్రత్యేక విద్యాలక్షణాలు. పాఠ్య గ్రంథాల రచనలో గల రచయితల  శయ్యను పట్టేసేవారు. ఆయనకు



పి.వి. మెట్రిక్‌లేషన్ విద్యార్థిగా (నల్లకోటుతో)

ఎంత జ్ఞాపకశక్తి అంటే - స్కూలు పక్షాన యాత్రలకు వెళ్ళి తిరిగి వచ్చిన తరువాత కొన్ని నెలలపాటు యాత్రా విశేషాలను చూచింది చూచినట్లు సహచరులకు సవివరంగా చెప్పేవారు. అంతటి జ్ఞాపకశక్తి ఉన్న వారికి ఎల్ఎల్బిలో స్వర్ణపతకం రాకుండా ఎలా వుంటుంది ! ఆయనకు ఏదైనా నేర్చుకోవాలన్న తపన ఎక్కువ అనే దానికి చక్కని ఉదాహరణ కంప్యూటరు విద్య. 60 ఏళ్ళ వయసులో కూడా రాజీవ్‌గాంధీ నుండి కంప్యూటరు ఉపయోగాన్ని గ్రహించి, కంప్యూటరు నేర్చుకొని గంటలకొద్దీ కంప్యూటరు ముందు గడిపేవారు. రెండవ తరగతి వరకు వంగరలోనే విద్యాభ్యాసం చేసిన పి.వి.కి వంగరతో విడదీయరాని అనుబంధం ఉండేది. దొరల కుటుంబంలో పుట్టినప్పటికీ అందుకు భిన్నంగా ఆయన నిరుపేదలతోనే సన్నిహితంగా మెలిగేవారు. గ్రామీణ ఆటలు, చెరువులో ఈత కొట్టడం, అల్లరి పనులు చేస్తూ ఆటపట్టించటం వంటి బాల్య చేష్టలు చేస్తూ ఆహ్లాదకర వాతావరణంలో బాల్యాన్ని గడిపారు.

## వివాహం - కుటుంబం



**భార్య సత్యమ్మతో (పెళ్ళినాడు)**

పివికి సత్యమ్మగారితో వివాహమైంది. పివి దంపతులకు ముగ్గురు కుమారులు, అయిదుగురు కుమార్తెలు సంతానంగా కలిగారు. సత్యమ్మగారు పుణ్యస్త్రీగానే వెళ్ళిపోయారు. రంగారావు, రాజేశ్వరరావు, ప్రభాకరరావులు కుమారులు కాగా, శారద, సరస్వతి, వాణి, జయ, విజయలు కుమార్తెలు.



పి.వి. కుటుంబం : ఆయన తల్లి రుక్మాబాయమ్మ, తమ్ముడు మనోహర్‌రావులతో పాటు కొడుకులు, కూతుళ్ళు, మనవళ్ళు, మనమరాళ్లు

# 3 రాజకీయరంగ ప్రవేశం

1938లోనే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వందేమాతరం గీతాన్ని ఆలపించి నిజాం ప్రభుత్వ ఆగ్రహానికి గురయ్యారు. సాంఘిక అనైక్యతలను నిరసించేవారు. సత్యాగ్రహ విధాన సఫలతను గూర్చి సందేహించేవారు. దయానంద సరస్వతి అభిప్రాయాలను అభిమానించేవారు. హిందూ సమాజంలో మౌలికమైన మార్పులు రానిదే దేశ పారతంత్ర్యం తొలగబోదని భావించేవారు. ఆంధ్రమహాసభ నాయకుల మితవాద ధోరణులు నిజామ్‌షాహి కళ్ళు తెరపించలేవనీ, మరింత తీవ్రవాద భావ సంచలనంతో కూడిన రాజకీయాలు అవసరమనీ అనుకుంటుండేవారు. కాళోజీ నారాయణరావు నాయకత్వ సాహసితకు అబ్బురపడేవారు. భూస్వామ్య ఆధిపత్యానికి సవాలైన కమ్యూనిస్టు ఉద్యమధోరణులను అభినందించేవారు. కానీ, తగు మాత్రం సత్తా సమీకరణ లేనిదే త్వరపడి పోలీసు ఆయుధాలను ఎదిరిస్తామనడం సాధ్యపడే పనికాదని హెచ్చరికలు చేసేవారు. విద్యార్థి దశలోనే గాంధీజీ పిలుపు మేరకు దేశ స్వాతంత్ర్యం కోసం జరుగుతున్న సత్యాగ్రహోద్యమంలో పాల్గొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో నిమగ్నమయ్యారు.

హైదరాబాద్ సంస్థాన విమోచనోద్యమంలో కీలకపాత్ర పోషించారు. రజాకార్లకు వ్యతిరేకంగా ఉద్యమించారు. రాష్ట్ర ప్రభుత్వోద్యోగిగా (గ్రామ పట్వారి) కొంతకాలం, మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుగారి వద్ద మరికొంత కాలం జూనియర్ లాయర్గా పనిచేశారు. 1951లో ఎ.ఐ.సి.సి. సభ్యులయ్యారు. 1952లో కరీంనగర్ లోక్సభ నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. 1957లో మంథని నియోజక వర్గం నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో తెలంగాణా సాయుధ పోరాటం సాగిన సమయంలోనే స్వామీజీ రామానందతీర్థ నాయకత్వంలో కాంగ్రెస్లో ప్రగతిశీల శక్తులకు ప్రాతినిధ్యం వహించారు. స్వాతంత్ర్యానంతరం అయిదున్నర దశాబ్దాల కాలంలో భారత జాతీయ కాంగ్రెస్ ప్రతినిధిగా భారత ప్రధానమంత్రి పదవిని చేపట్టిన అయిదుగురిలో చివరి వ్యక్తి పి.వి. ఈ అయిదుగురిలో ముగ్గురు (నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ) నెహ్రూ కుటుంబానికి చెందినవారు కాగా నాలుగవ వ్యక్తి లాల్బహదూర్ శాస్త్రి. ఒకే ఒక్కడు ఆ ఒక్కడు పి.వి. అంతటి విలక్షణత, వైవిధ్యం గల రాజకీయనాయకు డాయన.

# 4 రాజకీయ పదవులలో పి.వి.

1962 నుండి 1973 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో వివిధ శాఖల్లో సహాయ మంత్రిగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా పదవులు నిర్వహించారు. జైళ్ళు, న్యాయం, సమాచార శాఖామాత్యులుగా; న్యాయ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మాత్యులుగా; ఆరోగ్య వైద్య శాఖామాత్యులుగా; విద్యాశాఖామాత్యులుగా; ముఖ్యమంత్రిగా పదవులు నిర్వహించారు. భూమి రికార్డుల చిక్కుదీసి చక్కదిద్దారు. అనంతపురం వద్ద ఆరుబయట జైలును నెలకొల్పారు. దేవాదాయశాఖా మంత్రిగా రాష్ట్రం మొత్తానికి వర్తించేలా సమగ్ర చట్టాన్ని రూపొందించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్ర దేవాదాయచట్టంలోని విశిష్ట అంశాలను, తెలంగాణా ప్రాంతంలో అమలులో ఉంటూ వచ్చిన నిబంధనలను సమన్వయ పరచి ఈ చట్టాన్ని తీసుకువచ్చారు. వైద్య ఆరోగ్య శాఖామాత్యులుగా విడివిడిగా ఉన్న వైద్య, ఆరోగ్యశాఖల రెండింటినీ ఒకే మంత్రిత్వశాఖగా విలీనం చేశారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/PVNarasimharao**

* * *